ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 120
సంచిక : 241
పేజీలు : 3
మంగళవారం 19 మే, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## జీతం ఇప్పించండి మహా ప్రభువులు

**-పోషణకి ఇబ్బందిగా ఉంది**



**టీ మీడియా, మే18, దుమ్ముగూడెం :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల పరిధిలో నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్ గా పనిచేస్తున్నాను..కాటిబోయిన సీతమ్మ.... నేను గత 25 సంవత్సరాల నుండి నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంటిజెంట్ వర్కర్ గా పనిచేస్తూ ఉన్నాను, నేను చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నాను, అయినప్పటికీ నా యొక్క జీతం, 20నెలలు బకాయి రావలసి ఉంది, ఆగస్టు 2024 నుండి మే 2026 వరకు జీతం రావాల్సి ఉంది, నా యొక్క జీతం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ ( హెచ్ డి ఎస్ )నుండి, గతంలో చెల్లించేవారు, ప్రస్తుతం, ఆ బడ్జెట్ లేట్ అవుతున్నందున నా జీతం ఆగిపోయిందని, వైద్యాధికారులు చెబుతున్నప్పటికీ, కుటుంబ పోషణకు చాలా ఆటంకం కలుగుతుంది దయచేసి, జిల్లా వైద్యాధికారి స్పందించి నాకు రావలసిన నెలల జీతాన్ని అందివ్వాలని అధికారులు వేడుకుంటున్నాను.

# వరదలలో సూచనలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### విజయవంతంగా ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్

**టి మీడియా, మే 18, ఖమ్మం:**

వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని, విపత్తుల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు జిల్లా యంత్రాంగాన్ని మాన్సూన్ సీజన్‌కు పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు చేపట్టిన ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని మున్నేరు పరివాహక ప్రాంతంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్.డి.ఎం.ఏ) మార్గదర్శకాలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన వరద ప్రమాదాల మాక్ ఎక్సర్సైజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి వరదల వంటి విపత్తుల సమయంలో అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం నివారించవచ్చని అన్నారు. సాధారణంగా ప్రజలు నీరు కళ్లకు కనిపించే వరకు ఇళ్లను ఖాళీ చేయరని, ఈ ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు అధికారికంగా ఎవాక్యుయేషన్ సూచనలు ఇచ్చినప్పుడు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు.వర్షాకాలంలో సంభవించే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందిన వెంటనే వివిధ శాఖలు ఏ విధంగా స్పందించాలి, ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి, రెస్క్యూ బృందాలు ఎలా పనిచేయాలి, రిలీఫ్ క్యాంపులను ఎలా నిర్వహించాలి వంటి అంశాలపై స్టెప్ బై స్టెప్ విధానంలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, టిఎస్టిడి, అగ్నిమాపక, పశుసంవర్ధక శాఖ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సాధన నిర్వహించి నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవచ్చున్నారు. అంతకుముందు మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగ వరదల కారణంగా మున్నేరు పరివాహక ప్రాంతం ముంపుకు గురవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూమ్ సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అప్రమత్తం చేసింది. స్థానికంగా ఉన్న ఆపద మిత్ర వాలంటీర్ల సహకారంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేర్చడం జరిగింది.రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ బాధితులకు అందించాల్సిన ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.వరదల సమయంలో ప్రజలు ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, భూ పత్రాలు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమయంలో వెంట తీసుకుని వెళ్లేందుకు ప్రతి కుటుంబం ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అన్నారు.ప్రజల్లో విపత్తుల నిర్వహణపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవగాహన వీడియోలు రూపొందించి వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జనరల్ ఆస్పత్రి వద్ద వరదలలో



ఎవరైనా చిక్కుకుంటే వారిని సంరక్షించి వైద్య సేవలు అందించేలా మాక్ ఎక్సర్సైజ్ చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్డిఆర్ఎఫ్ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ బి. మరియాదాస్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఏఎంవిఐ, టీజీ ఎన్పిడిసిఎల్, వైద్య, ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, మునిసిపల్, రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, రెస్క్యూ బృందాలు, ఆపద మిత్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సిద్ధం

### జిల్లా కలెక్టర్ అంకిత్

### విధి శాఖలతో మాక్ డ్రిల్ నిర్వహణ

**టి మీడియా, మే 18,బూర్గంపాడు:**

తెలంగాణలో విపత్తుల నిర్వహణ, వరదలు, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, సహాయక చర్యలపై సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. విపత్తుల నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాణనష్టాన్ని నివారించడమే ప్రాధాన్యం. ప్రజలు భయపడవద్దు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి తక్షణ సహాయం అందించాలి

బూర్గంపాడు మాక్ డ్రిల్ జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కార్యాలయంలోని ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుండి మాక్ డ్రిల్‌ను పర్యవేక్షించారు.ఫైర్ అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన డ్రిల్‌కు 6వ బెటాలియన్ టీజీఎస్పీ కే. శంకర్, సీఆర్పీఎఫ్ కమాండర్ రాజేష్ దోగ్రా అబ్జర్వర్లుగా వ్యవహరించారు.



**డెమోలో ప్రదర్శించినవి:** వరద ప్రాంతాల నుంచి లైఫ్ జాకెట్లు, బోట్లతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపుఅంబులెన్స్‌ల ద్వారా పునరావాస కేంద్రాలకు తరలింపు త్రాగునీరు, భోజనం, వైద్య సేవలు, తాత్కాలిక నివాస సదుపాయాల కల్పనగజఈతగాళ్లతో

రెస్క్యూ ప్రదర్శన

ఎస్సీ కాలనీ నుంచి 10 మంది గర్భిణీలు, 45 మంది చిన్నారులు సహా 200 మందిని, 26 పశువులను బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పునరావాస కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్య సేవలు, ఆశ్రయం, త్రాగునీరు, ఆహారం అందించారు.


## టీ హబ్‌ల మాటున అక్రమ వ్యాపారం

### స్కూళ్లు, ఆస్పత్రుల మధ్య 'స్మోక్ జోన్‌లు'




**టీ మీడియా,మే18,ఖమ్మం:** ఖమ్మం నగరంలో స్కూళ్లు, కాలేజీలు, ఆస్పత్రుల మధ్యలో ఏర్పాటైన టీ హబ్‌లు యువతను ఆకర్షించేలా 'స్మోక్ జోన్‌ల' పేరుతో లక్షల్లో వ్యాపారం నడుపుతున్నాయి.వీటికి మున్సిపల్ రికార్డుల్లో చిన్న నివాస గృహాలుగా చూపిస్తూ అనుమతులు తీసుకున్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో మాత్రం భారీ స్థాయిలో వాణిజ్య కార్యకలాపాలు సాగుతున్నాయి.భద్రతకు గాలికొదిలింపు

టీ హబ్‌లలో అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు మచ్చుకైనా కనిపించడం లేదు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో, విద్యా సంస్థల పక్కనే ఇలాంటి వాటికి అనుమతులు ఎలా ఇచ్చారన్న ప్రశ్న తలెత్తుతోంది.స్థానికులు, తల్లిదండ్రుల ఆరోపణ ప్రకారం యువతను ఆకర్షించేందుకు ప్రత్యేక 'స్మోక్ జోన్‌లు' ఏర్పాటు చేస్తున్నారు. ఇది విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ బడా అక్రమం వెనుక బడా బాబుల హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.



# వినతులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టి మీడియా, మే 18,ఖమ్మం:**



ప్రజా వినతులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూర్ మండలం మర్లపాడు గ్రామంలోని స్టేట్ పంచాయత్ రాజ్ చాంబెర్ ఫార్మర్ డైరెక్టర్ భీం రెడ్డి పుల్లా రెడ్డి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఎం. అంజయ్య ఇంటి వరకు సిసి డ్రైయిన్ నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయత్ రాజ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం రాజ్యతండా కు చెందిన టి.సునీత, బి.కృష్ణ, సత్యానాగేంద్ర ముగ్గురు కలిపి గుండ్రాతిమడుగు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 46/ఊ/2/1/2 లో కొంత భూమి ఉందని, వీటి మార్కెట్ విలువ అధికంగా ఉందని దీనినీ తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ రెవెన్యూకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీమ్ టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నప్పుడు టర్మినేషన్ పద్ధతిలో విధుల నుండి తొలగించారని తిరిగి తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంఅండ్ హెచ్ఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 20న మెడికల్ షాపుల బంద్..

- చింతూరులో అధికారులకు ముందస్తు సమాచారం..

**టీ.మీడియా,మే18,చింతూరు:**



దేశవ్యాప్తంగా ఈ నెల 20వ తేదీ బుధవారం నిర్వహించనున్న అఖిల భారత కెమిస్టుల సమ్మె నేపథ్యంలో మండల కేంద్రంలోని మెడికల్ షాపుల నిర్వాహకులు ముందస్తుగా అధికారులకు సమాచారం అందజేశారు. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను అరికట్టాలని, నకిలీ మందుల విక్రయాలను నియంత్రించాలని కోరుతూ అఖిల భారత కెమిస్టులు,డ్రగ్గిస్టుల సంఘం దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో చింతూరు మండల కేంద్రంలోని మెడికల్ షాపుల యజమానులు సమ్మె నిర్వహణపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల్ కృష్ణ కు ముందస్తు సమాచారం అందజేశారుఅత్యవసరంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు ముందుగానే అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ షాపుల నిర్వాహకులు సూచించారు. సమ్మె కారణంగా వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ అలీ ,హాసన్ అలీ, నాని, వెంకట రమణ, వెంకన్న, , సాయి ,మనోహర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్ర నిర్మాణానికి భూమి పూజ

**టీ మీడియా, మే 18, కురవి:**

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కాంపెల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్ర నిర్మాణం భూమి పూజ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిధులుగా మండలం ఎమ్మార్వో పూర్ణచంద్రరావు స్థానిక సర్పంచ్ ఎల్లమ్మ,వెంకట వీరయ్య ఆత్మ చైర్మన్, నల్లు సుధాకర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్రంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు పాల్గొని మాట్లాడుతూ సామాజిక చైతన్యానికి ఆర్థిక అసమానతలను రూపుమాపటం కోసమై చైతన్యస్ఫూర్తి ప్రధాత భారత రాజ్యాంగం ప్రజలకు ఓటు హక్కు ప్రదాత ప్రపంచ మేధావి జ్ఞాన,సూర్యుడు, యునెస్కో నుంచి ప్రపంచ మేధావి అతని పుట్టినరోజు మహా మేధావి ఐక్యరాజ్యసమితి గుర్తించిన ప్రపంచ రాజ్యాంగంలనూ అధ్యయనం చేసిన మేధావి ఆయన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారివిగ్రహాన్ని మన కాం పెల్లి గ్రామంలో నిలుపుకోవడం ఆయనకు మనం ఇచ్చిన నివాళి ముందు తరాలకు దిక్సూచి అతని చూపుడువేలు చెపుతావుంది మేలుకొలుపుమనీ అందుకనే ఈ విగ్రహాన్ని నిలుపుకొని కాపాడుకోవాలని వారన్నారు,, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి కొప్పుల వెంకట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మల్ల వెంకటేశ్వర్లు సిద్దు కనకం బాబు తేలూరి వీరస్వామి తేలూరిశ్రీను తేలూరి ముత్తయ్య వివిధ సంఘాల వివిధ పార్టీలు గ్రామ పెద్దలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీఐ మురళిని కలిసిన కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపూడి

**టీ.మీడియా,మే18. ముదిగొండ :**



మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య ముదిగొండ సీఐ మురళి ని సోమవారం పోలీస్ స్టేషన్లో కలిసి శాలువా కప్పి, మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో ా× లు అశోక్, కృష్ణ ప్రసాద్,మాజీ జడ్పీటీసీ లు మందరపు నాగేశ్వరావు, పసుపులేటి దేవంద్రం, ఉసికల రమేష్,ముదిగొండ గ్రామశాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు, వెంకటాపురం గ్రామశాఖ అధ్యక్షులు గంట వెంకటరావు, నాయకులుకొమ్ము నర్సింహారావు సామినేని నాగేశ్వరావు,గంట కృష్ణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సైన్యంతోనే ప్రజా హక్కుల రక్షణ

- పాటలతో ప్రజల్లో చైతన్య జ్యోతి వెలిగించాలి

**టీ మీడియా,మే18,సింగరేణి(కారేపల్లి):**




పాటిమీదగుంపు గ్రామంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పాటల శిక్షణా శిబిరం రెండో రోజు విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ. జబ్బార్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు ప్రమాదంలో ఉన్నాయని అన్నారు. మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ సంస్కృతి పేరుతో విచ్ఛిన్నం చేస్తున్న శక్తులకు ప్రత్యామ్నాయంగా ప్రజల కోసం ప్రజల తరఫున ప్రత్యామ్నాయ సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం బలమైన సాంస్కృతిక సైన్యాన్ని తయారు చేయాలని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా శిబిరానికి ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు కె. నరేంద్ర ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తుండగా, పాటల పెద్దన్న జగన్, వేముల సదానంద్ శిక్షకులుగా శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మోటమర్రి జగన్మోహన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండల్ రావు, వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు, ఐద్వా నాయకురాలు ఉమా వతి, గిరిజన సంఘం నేత వజ్జ రామారావు, సూరపాక సర్వయ్య, ధనమ్మ, బచ్చల బుజ్జమ్మ, దారావత్ వినోద్ కుమార్, ఉప్పాల రమాదేవి, దారావత్ సరిత, ఈసం వీరస్వామి, దారావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## 20న మధిరలో మెడికల్ షాపులు బంద్

**టి మీడియా, మే 18, మధిర:**




దేశవ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ బంద్‌కు మధిర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు బి. గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, కోశాధికారి వై. శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. మధిర పట్టణంలోని అన్ని మెడికల్ షాపులను 20వ తేదీన స్వచ్ఛందంగా బంద్ చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ, తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. అన్ని మెడికల్ షాపుల యజమానులు బంద్‌లో పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫార్మసీ రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా అక్రమ ఈ-ఫార్మసీల నియంత్రణ, మందులపై భారీ డిస్కౌంట్ల నియంత్రణ, జీఎస్ఆర్ 220(ఈ) నిబంధనల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా అక్రమంగా మందుల విక్రయాలు పెరగడంతో చిన్న, మధ్య తరహా మెడికల్ దుకాణాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోగుల భద్రత, నాణ్యమైన ఔషధాల సరఫరా, ఫార్మసీ రంగ పరిరక్షణ కోసమే ఈ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు సహకరించి కెమిస్టుల ఆందోళనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దొడ్డ మురళి, వై. రాము, వెచ్చ శ్రీను, వి. అనంత రామయ్య, కె. వంశీ, జి. రామ శ్రీను, వెంకట్, సాగర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోల్స్ ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు

- టి మీడియాకథనానికి స్పందన

**టి మీడియా, మే 18, ఖమ్మం రూరల్ :**



విద్యుత్ తీగెలు కిందికి వేలాడుతున్న తరుణంలో రైతుల సమస్య పై శుక్రవారం "టి మీడియా దినపత్రిక లో "విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో ఇబ్బంది పడుతున్న చింతపల్లి గ్రామ రైతులు అనే కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల సమస్యను గుర్తించి, రైతులకు ఇబ్బంది కలగకుండా మిడిల్ పోల్స్ ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగలు కిందకు వాలిపోవడంతో ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు వెళ్లడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. రైతులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో "టి మీడియా లో కథనం ప్రచురితమైంది. కథనం వెలువడిన వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి, మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి తీగలను పైకి లేపారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ టి మీడియా కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన టి మీడియా పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు.

## కనిపించని స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్

- తొలి రోజే హాజరు- ఆ తర్వాత మండలానికి దూరం

**టీ మీడియా, మే 18, సింగరేణి(కారేపల్లి):**




ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలు తీరుపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రణాళిక ప్రారంభమైన మొదటి రోజు మాత్రమే స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్ మండలంలో కనిపించారు. ఆ తర్వాత ఇప్పటి వరకు మండలం వైపు తిరిగి చూడలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్యలు, రోడ్లు, విద్యుత్, గ్రామపంచాయతీ అభివృద్ధి పనులను సమీక్షించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ స్పెషల్ ఆఫీసర్ గైర్హాజరు కావడం ప్రజల్లో అసంతృప్తికి కారణమైంది. ప్రత్యేక అధికారులను నియమించి ప్రగతి ప్రణాళికను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావించినా, క్షేత్రస్థాయిలోఅధికారులుపర్యటించకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నా పట్టించుకునే వారులేకప్రజలుఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్ మండలాన్ని సందర్శించి గ్రామాల వారీగా సమస్యలను తెలుసుకొని, 99 రోజుల ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఇళ్ల ప్లాట్లకు లాటరీ నిర్వహిస్తాం




### ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వాల్

**టీ.మీడియా,మే18,చింతూరు:**
పోలవరం ప్రాజెక్టు -- ఫేజ్ 1బి పరిధిలో చింతూరు గ్రామ గిరిజనేతర నిర్వాసితులకు తాడువాయి ఆర్ ౘ ఆర్ కాలనీలో ప్లాట్ల కేటాయింపునకు లాటరీ కార్యక్రమం నిర్వహిస్తామని ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.పోలవరం బహుళ ప్రయోజన సేద్యపునీటి ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో 41.15 కాంటూర్ స్థాయి పరిధిలో ప్రభావితమవుతున్న మండలంలోని చింతూరు గ్రామ ప్రజలకు సమగ్ర పునరావాసం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని . ఈ క్రమంలో, గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన నివాస సదుపాయాలు, మౌలిక వసతులు, స్థిరమైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ఐటిడిఏ చింతూరు ఆధ్వర్యంలో పునరావాస కార్యక్రమాలు వేగవంతంగా అమలు చేయబడుతున్నాయని తెలిపారు .ఈ నేపథ్యంలో, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని తాడువాయి గ్రామంలో అభివృద్ధి చేస్తున్న ఆర్ ౘ ఆర్ కాలనీలో ప్లాట్ల కేటాయింపునకు సంబంధించి లాటరీ కార్యక్రమాన్ని 21.05.2026 తేదీన ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయం, చింతూరులో నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ చింతూరు వెల్లడించారు. ఈ కార్యక్రమం పోలవరం ప్రాజెక్టు ఫేజ్ -- 1బి పరిధిలోని చింతూరు గ్రామ గిరిజనేతర నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియలో ఒక ముఖ్యమైన దశగా భావిస్తున్నట్లు తెలిపారు.చింతూరు గ్రామానికి సంబంధించిన పునరావాస ప్రక్రియలో భాగంగా రిహాబిలిటేషన్ ౘ రీసెటిల్‌మెంట్ అధికారి, చింతూరు విడుదల చేసిన డ్రాఫ్ట్ స్కీమ్స్ -- 1 మరియు 2 ఆధారంగా గ్రామ ప్రజల నుండి ఇప్పటికే ఆప్షన్ ఫారాలు స్వీకరించబడినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ అవసరాలు, ఆర్థిక పరిస్థితులు, వ్యక్తిగత అభిరుచులను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వ నిర్మాణ గృహాలు లేదా స్వీయ నిర్మాణ గృహాల ఎంపికలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు.ఈ లాటరీ కార్యక్రమం ద్వారా తాడువాయి ఆర్ ౘ ఆర్ కాలనీలో బ్లాకుల వారీగా ఎన్ని ప్రభుత్వ నిర్మాణ గృహాలు అవసరమవుతున్నాయన్నారు , ఎన్ని స్వీయ నిర్మాణ ప్లాట్లు అవసరమవుతున్నాయనే అంశాలపై స్పష్టత పొందడం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్లాకుల వారీగా తుది కేటాయింపులు నిర్ణయించబడలేదని, ప్రజల నుండి స్వీకరించిన ఆప్షన్ ఫారాల ఆధారంగా అవసరాల అంచనా, వర్గీకరణ, ప్రణాళిక ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు.అదేవిధంగా, పునరావాస ౘ పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన జి.ఓలో పేర్కొన్న 3వ షెడ్యూల్ ప్రకారం ఆర్ ౘ ఆర్ కాలనీలో కల్పించబడే మౌలిక వసతులు, ప్రజా సౌకర్యాల వివరాలను కూడా ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయనున్నట్లు తెలిపారు. తాగునీటి సదుపాయం, సీసీ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, వీధి దీపాలు, పాఠశాల భవనాలు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాల్, ఆరోగ్య కేంద్రం, ప్రార్థనా స్థలాలు, మార్కెట్ ప్రదేశాలు, ఇతర ప్రజావసర సదుపాయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ లాటరీ ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఆర్ ౘ ఆర్, ఇంజనీరింగ్, ఐటిడిఏ శాఖల అధికారులు పాల్గొననుండగా, నిర్వాసిత కుటుంబాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో లాటరీ నిర్వహించబడుతుందన్నారు . ప్రజల్లో ఎటువంటి అనుమానాలు లేకుండా, పారదర్శక విధానంలో ప్రతి దశను అమలు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా ప్రభావితమవుతున్న కుటుంబాలకు కేవలం నివాస స్థలం మాత్రమే కాకుండా, అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన సమగ్ర పునరావాస కాలనీని అందించడం ప్రభుత్వ లక్ష్యమని ప్రాజెక్టు అధికారి తెలిపారు. నిర్వాసిత కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా సురక్షితమైన, సౌకర్యవంతమైన, స్థిరమైన పునరావాస వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.చింతూరు గ్రామ ప్రజలు ఈ లాటరీ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై తమకు సంబంధించిన వివరాలను తెలుసుకొని అధికారులకు సహకరించాలని పి వో తెలిపారు.

## త్రాగు నీటి కోసం అల్లాడుతున్న ప్రజలు

- 15 రోజులుగా సరఫరా నిల్.



**టీ మీడియా, మే 18, కూసుమంచి:**
అసలే వేసవికాలం.,అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర త్రాగునీటి సమస్య , దాహం.దాహం ...అంటూ ప్రజలు త్రాగునీటి కొరకు అల్లాడుతున్నారు. తమ సమస్యను పట్టించుకునే నాధుడే లేడా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా అధిక జనాభా గల మండల కేంద్రం కూసుమంచి లో 15 రోజులుగా త్రాగునీటి సమస్య ఏర్పడడంతో ప్రజలు అల్లాడుతున్న పరిస్థితి. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతోనే త్రాగునీటి సమస్య తీవ్రతరమైందని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలేరు నుండి కూసుమంచికి త్రాగునీటి సరఫరా పైపులైను గత 15 రోజుల క్రితం పగిలింది.మిషన్ భగీరథ అధికారులు వెంటనే పైపులైను మరమ్మతులు చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడంతో, సమస్య తీవ్రతరమైందని ప్రజలు ఆరోపించారు. మేజర్ గ్రామపంచాయతీ కూసుమంచిలో సుమారు 8 వేల జనాభా నివసిస్తున్నప్పటికీ, అధికారులు త్రాగునీటి సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలం ,అధిక ఉష్ణోగ్రతలు, అయినందున పిల్లలు ,వృద్ధులు ,త్రాగునీటి కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీటి సరఫరా పైపులైను పగిలిపోవడంతో పూర్తిగా నీటి సరఫరా నిలిచిపోయింది .దాంతో గ్రామపంచాయతీ పాలకులు, అధికారులు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేస్తున్నారు. గ్రామంలో 8 వేల జనాభా నివసిస్తుండగా కేవలం 3 ట్యాంకర్ల నీటి సరఫరా చేస్తున్నందున, సరిపడ నీరు లభించక మహిళలు వృద్ధులు గంటల తరబడి బిందెలతో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. త్రాగునీటి కోసం అక్కడక్కడ ప్రజల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ,అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించి ,తమకు త్రాగునీరు అందించాలని మండల కేంద్రం కూసుమంచి గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. తక్షణమే సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని కూసుమంచి గ్రామ ప్రజలు హెచ్చరించారు.




## టీ మీడియా కథనానికి స్పందించిన వార్డు సభ్యులు

**టీ మీడియా, మే 18, కురవి :**
చెరువులో మట్టి తరలింపు చిద్రమవుతున్న రోడ్లు మే17 తారీఖున ప్రచురించిన టీ మీడియా కథనానికి కురవి మేజర్ పంచాయితీ వార్డు సభ్యులు బాదే వీరభద్రం, దైద భద్రయ్య, తేజావత్ ప్రమోద్, రాగం వీరభద్రం స్థానికులు కొంపెల్లి లక్ష్మీనారాయణ లు సింగరాయకుంట లో మట్టితోవ్వకాలను జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని పరిశీలించి మట్టి తవ్వకాలను జరుపుతున్న జెసిబిని అడ్డుకున్నారు. మట్టిని తరలిస్తున్న టిప్పర్లను పంపించి వేశారు.




## ఫిట్ తెలంగాణ దిశగా సింగరేణి మండలం అడుగులు

**టీ మీడియా,మే18,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా 2కే వాక్‌థాన్, యోగా, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రజా పాలన -- ప్రగతి పథంలో తెలంగాణ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు మండల ఇన్‌చార్జి ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు.యువతలో శారీరక దారుఢ్యంపై అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చడం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.యోగా, ధ్యానంతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు గాదపాడు సర్పంచ్ రంజిత్ కుమార్ ,సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్(టోనీ), వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## కారేపల్లి గోదాంవద్ద రైతుల ఆందోళన

### గోదాం నిండిందని మొక్కజొన్న దింపని అధికారులు

### 200 కిలోమీటర్ల గోదాం కేటాయింపుపై నిరసన



**టీ మీడియా,మే18,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లిలో మొక్కజొన్న రైతులు సోమవారం రాత్రి అందోళనకు దిగారు. సోసైటీ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రం ద్వారా ట్రాక్టర్లు, లారీలతో తీసుకవచ్చి మొక్కజొన్న బస్తాలను అప్పాయిగూడెం గోదాంలో దించుకోకుండా తాత్సర్యం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. వే బ్రిడ్జి కాటా వద్ద రోజుల తరబడి వేచిచూస్తున్నామని సోమవారం వచ్చిగోదాం నిండిందని సోసైటీ వారి ద్వారా వేరే ప్రాంతాలకు పంపించుకోవాలని చెప్పుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లిలోని జిన్నింగ్ మిల్లులో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసిన అధికారులు దానిలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన వారి మొక్కజొన్న నిల్వ చేస్తున్నారని ఇక్కడి రైతులు మాత్రం 200 కిలోమీటర్ల దూరంలోని నల్గొండ జిల్లా చిలకమర్రి గోదాంకు పంపుకోవాలని తెల్పటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రం నుండి బస్తాలు తరలింపుకు లారీలు రాక పోవటంతో రైతులు లారీలు, ట్రాక్టర్లలను తెప్పించుకోని గోదాంకు వస్తే తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ మొక్కజొన్న కారేపల్లి లోని గోదాంలోని నిల్వ చేసేలా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల అందోళన వద్దకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు లాకావత్ లక్ష్మన్, రైతులు, అధికారులతో మాట్లాడారు.రైతుల ఆవేదనను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ దృష్టికితేవటంతో అయన స్పందించి మంగళవారం కల్ల కారేపల్లిలోనే దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకుంటానాని హామీ ఇవ్వటం రైతులు శాంతించారు.

## రూరల్ మండల అధ్యక్షుడు కి సన్మానం



**టీ మీడియా, మే18, ఖమ్మం రూరల్:**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఖమ్మం జిల్లాలో మండల అధ్యక్షులును పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశం మేరకు ప్రవేశపెట్టిన కొత్త అధ్యక్షులు నీ నిమకమం చేపట్టటిన విషయం తెలిసింది .అందులో భాగంగానే ఖమ్మం రూరల్ మండలం లోని చింతపల్లి గ్రామం నివాసి తోట వీరభద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ఎన్నికైన సందర్భంగా గ్రామం లో సన్మాన కార్యక్రమం నిర్వహించటశీ జరిగింది .ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యం చిన్న కృష్ణ రావు పాల్గొనడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి మండల అధ్యక్షుడు తోట వీరభద్రం మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత మన గ్రామం కి అధ్యక్ష పదవి రావటం మనందరి అదృష్టం గా భావిస్తున్నాను అని మండలం లోనీ అన్ని గ్రామాల తో పాటు మన గ్రామ అభివృద్ధి లో ముందుఉండి నడిపిస్తాను అని చెప్పటం జరిగింది.

## అంబేద్కర్ విగ్ర నిర్మాణానికి భూమి పూజ

**టీ మీడియా, మే 18, కురవి:**
తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కాంపెల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్ర నిర్మాణం భూమి పూజ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిధులుగా మండలం ఎమ్మార్వో పూర్ణచంద్రరావు స్థానిక సర్పంచ్ ఎల్లమ్మ,వెంకట వీరయ్య ఆత్మ చైర్మన్, నల్లు సుధాకర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్రంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు పాల్గొని మాట్లాడుతూ సామాజిక చైతన్యానికి ఆర్థిక అసమానతలను రూపుమాపటం కోసమై చైతన్యస్ఫూర్తి ప్రధాత భారత రాజ్యాంగం ప్రజలకు ఓటు హక్కు ప్రదాత ప్రపంచ మేధావి జ్ఞాన,సూర్యుడు, యునెస్కో నుంచి ప్రపంచ మేధావి అతని పుట్టినరోజు మహా మేధావి ఐక్యరాజ్యసమితి గుర్తించిన ప్రపంచ రాజ్యాంగంలనూ అధ్యయనం చేసిన మేధావి ఆయన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారివిగ్రహాన్ని మన కాం పెల్లి గ్రామంలో నిలుపుకోవడం ఆయనకు మనం ఇచ్చిన నివాళి ముందు తరాలకు దిక్సూచి అతని చూపుడువేలు చెపుతావుంది మేలుకొలుపుమనీ అందుకనే ఈ విగ్రహాన్ని నిలుపుకొని కాపాడుకోవాలని వారన్నారు,, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి కొప్పుల వెంకట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మల్ల వెంకటేశ్వర్లు సిద్దు కనకం బాబు తేలూరి వీరస్వామి తేలూరిశ్రీను తేలూరి ముత్తయ్య వివిధ సంఘాల వివిధ పార్టీలు గ్రామ పెద్దలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బోనం సమర్పించిన మాజీ మంత్రి



**టీ మీడియా, మే18, కురవి:**మండలంలో పెద్దతండ గ్రామంలో బొడ్రాయి పండుగ కార్యక్రమానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. హాజరై, కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ దేవతకు భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు.ఈ..సందర్భంగా గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మమేకమైన ఆమె గ్రామ దేవత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ..కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ యువ నాయకులు గుగులోతు శ్రీరాంనాయక్, స్థానిక మాజీ సర్పంచ్ గుగులోత్ వనజ శ్రీరామ్, బానోత్ శారద తదితరులు పాల్గొన్నారు.